


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 26 | 05-04-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## బిఆర్ఎస్ ఖాతాలో

# ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

2 లో..

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్ పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మం చిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు.



## ఖానాపూర్ మున్సిపల్

# ఎన్నిక వాయిదా

2 లో..

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు.






2

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

## బాసర మాస్టర్

# ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు

6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి





బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిం చింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు.

వార్త 2లో

## ప్రజల దృష్టి మరల్చేందుకు

# దాడులు

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.





2 లో..

## తెలంగాణ సంపద

# కొల్లగొడుతున్న రేవంత్

కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు


బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

## సవాళ్లను విజయవంతంగా

# ఎదుర్కొన్నాం: జైశంకర్

2

ఇతర దేశాల నుంచి మాత్రమే కాకుండా, అంతర్గతంగా ఎదురైన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. వివిధ రూపాల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని అన్నారు.





2

## భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు...

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు

6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

పట్నం చైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక

క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక

రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం

ఎన్నిక సందర్భంగా జోగురామన్న హౌజ్ అరెస్ట్

నిర్మల్, అక్షరకలం ప్రతినిధి

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం

తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్టాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్టాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

వరంగల్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు–66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

## భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు...

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక ఒకటి చెల్లింపుల సమస్యల కారణంగా చైనాకు మళ్లిందంటూ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేలా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఇవాళ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది."భారత్‌లోని వాడినార్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక 'చెల్లింపు సమస్యల' కారణంగా చైనాకు మళ్లిందనే వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవ విరుద్ధం" అని మంత్రిత్వ శాఖ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ 40కి పైగా దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుందని, వాణిజ్యపరమైన అవసరాలను బట్టి ఏ దేశం నుంచైనా చమురును కొనుగోలు చేసే పూర్తి స్వేచ్ఛ భారత కంపెనీలకు ఉందని వివరించింది.అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షున్' అనే ఇరాన్ నౌక గుజరాత్‌లోని వాడినార్‌కు బదులుగా చైనాలోని డాంగింగ్‌కు వెళ్లినట్లు షిప్ ట్రాకింగ్ డేటాలో కనిపించడంతో ఈ ఊహాగానాలు మొదలయ్యాయి. చెల్లింపు నిబంధనలు కఠినతరం కావడం వల్లే ఈ మళ్లింపు జరిగి ఉండవచ్చని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.అయితే, ఈ వాదనలను కేంద్రం తోసిపుచ్చింది. చమురు వాణిజ్యం ఎలా పనిచేస్తుందో విస్మరించి ఈ ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. "బిల్స్ ఆఫ్ లాడింగ్ (రవాణా పత్రాలు)లో కొన్నిసార్లు సూచనాప్రాయంగా మాత్రమే గమ్యస్థానాలను పేర్కొంటారు. వాణిజ్యపరమైన ప్రయోజనాలు, కార్యాచరణ సౌలభ్యం కోసం సముద్ర ప్రయాణంలో ఉన్న నౌకలు గమ్యస్థానాలను మార్చుకోవడం సాధారణం" అని మంత్రిత్వ శాఖ వివరించింది. ఇదే సమయంలో ఇరాన్ నుంచి ఎల్‌పీజీ సరఫరాపై వస్తున్న కథనాలను కూడా ప్రభుత్వం ఖండించింది. ఇరాన్‌కు చెందిన 'సీ బర్డ్' అనే నౌక సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌పీజీతో ఏప్రిల్‌ఈ నెల 2న మంగళూరుకు చేరుకుందని, ప్రస్తుతం సరుకును అన్‌లోడ్ చేస్తోందని ధృవీకరించింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, రాబోయే నెలలకు అవసరమైన ముడి చమురును ఇరాన్‌తో సహా వివిధ దేశాల నుంచి భారత రిఫైనరీలు ఇప్పటికే భద్రపరుచుకున్నాయని, సరఫరాపై ఎటువంటి ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నాం: జైశంకర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇతర దేశాల నుంచి మాత్రమే కాకుండా, అంతర్గతంగా ఎదురైన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. వివిధ రూపాల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని అన్నారు. ఐఐఎం రాయ్‌పూర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భారత్ ఇతర దేశాలతో పాటు అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటోందని అభిప్రాయపడ్డారు.ప్రపంచవ్యాప్త ఒడిదుడుకుల నుంచి భారత్ దృఢంగా బయటపడిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోందని అన్నారు. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయని అన్నారు.ఎన్నో దేశాల్లో ఆశావాదం కొరవడిందని, కానీ మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆశావాద వాతావరణమే కనిపించిందని, రానున్న పదేళ్లు కూడా అలాగే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అతిపెద్ద ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటి అని గుర్తు చేశారు. ఇటీవల మన సామర్థ్యాలను పరీక్షించిన ఎన్నో షాక్‌ల నుంచి మనం విజయవంతంగా బయటపడ్డామని అన్నారు.

## గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి

పెద్దపల్లి,

గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

బావిలోకి దూసుకెళ్లిన కారు

ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

ముంబై,

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు.

# అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు

**విశాఖపట్నం,**

అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు

**మచిలీపట్నం,**

మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.

# బైక్‌ను బలంగా ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

**అనకాపల్లి,**

అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఎలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద రాత్రి 12 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు అనకాపల్లికి తరలిస్తుండగా చనిపోయారు. మృతి చెందిన ముగ్గురు యువకులు ఎలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మృతులు బంగారు నాని(24), గోవిందు (25) , పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బంగారి దుర్గాప్రసాద్(16)గా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు పెయింటింగ్ పనులు చేసుకోగా, మరో యువకుడు చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న కారు ...ఇద్దరు అక్కడిక్కడే మృతి

**కరీంనగర్,**

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ –పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో కారు ఒకవైపు భాగం మొత్తం నుజ్జునుజ్జ అయ్యింది. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఎండీ అదునాన్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఇక ఎండీ అబ్రార్ కారులో నుంచి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

### ఎప్‌స్టీన్ వ్యవహారంలో

### సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ

**వాషింగ్టన్,**

యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# వరి రైతులకు "మద్దతు" భరోసా

### జిల్లాలో 161 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### శిక్షణా కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి వెల్లడి

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

యాసంగి (రబీ) 2025–26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. శనివారం నల్లగొండలోని టీటీడీసీ జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో డి.ఆర్.డి.ఏ (సెర్ప్) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల (పీపీసీ ) సిబ్బందికి, వి.ఓ (విఓ ) అధ్యక్షురాళ్లకు, వి.ఓ.ఏ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

#### జిల్లాలో 161 కొనుగోలు కేంద్రాలు...

జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 25 మండలాల్లో 161 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసినట్లు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం రైతుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.





#### మద్దతు ధర మరియు ప్రోత్సాహకాలు

ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల వివరాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు.

గ్రేడ్ 'ఏ' ధాన్యం రూ. 2,389 (క్వింటాకు),

కామన్ గ్రేడ్ ధాన్యం రూ. 2,369(క్వింటాకు)

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు అదనంగా రూ. 500 బోనస్ అందించబడుతుంది.

#### రైతులు, సిబ్బందికి సూచనలు....


శిక్షణలో భాగంగా అధికారులు పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. తేమ శాతం 17శాతం లోపు ఉండాలి. ప్యాడీ క్లీనర్ ద్వారా తూర్పార పట్టి, తాలు, మట్టిపెళ్లలు లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలి. ప్రతి బస్తాలో 40 కిలోల 700 గ్రాములు మాత్రమే తూకం వేయాలి. తూకంలో పారదర్శకత కోసం 20 కేజీల బాటును అందుబాటులో ఉంచి రైతులకు సరిచూపాలి. రైతులు తమ పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను సమర్పించాలి. ప్రతి రైతు నుండి ఎకరాకు గరిష్టంగా 32 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారు. జిల్లా యంత్రాంగం నిర్ణయించిన విధంగా క్వింటాకు రూ. 45 మాత్రమే వసూలు చేయాలి. అంతకు మించి అదనపు నగదు కానీ, ధాన్యం కానీ అడగరాదని హెచ్చరించారు. ట్యాబ్ ఆపరేటర్లు ట్రక్ చిట్ రాగానే ఎంట్రీ పూర్తి చేసి, మరుసటి రోజే బిల్లులు సబ్మిట్ చేయాలి. రైతులకు చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు.

#### నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత వహించాల్సిందే...

ఏఈఓ ధృవీకరించిన ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపాలని, ఒకవేళ మిల్లుల వద్ద ధాన్యం రిజెక్ట్ అయితే దానికి సంబంధిత కొనుగోలు కేంద్రమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు. గన్నీ బ్యాగుల విషయంలో జాగ్రత్త వహించాలని, కమిషన్ కటింగ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య కోశాధికారి వై. సునీత, డీపీఎం వీరయ్య, ఏపీఎం బి. చంద్రశేఖర్, జిల్లాలోని అన్ని మండలాల ఏపీఎం లు, సీసీ లు, మార్కెటింగ్ ఎస్సి అర్పీ లు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం





**ఒంటిమిట్ట**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# అమరావతి పేరుతో ప్రజలపై భారం

### భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన

### చంద్రబాబు పదేపదే అబద్దాలతో మోసం

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి,**

అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్దాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. అమరావతిపై కుల ముద్ర వేయబోయారు. రేణుకాచౌదరి వ్యాఖ్యలను టీడీపీ ఎంపీలు ఎందుకు ఖండించలేదు. రేణుకా చౌదరి అన్న మాటలకు నారా లోకేష్ చప్పట్లు కొట్టారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నాని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కులముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరావతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు. మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. అమరావతికి కులం రంగును పులిమింది చంద్రబాబే. అమరావతిలో అవినీతిని మేం ప్రశ్నిస్తున్నాం. నేలమీద నిలబడి ఆలోచించాలని జగన్ సలహా ఇచ్చారు. అది చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. పార్లమెంటు అధికారాలు, చట్టాల తయారీ మీద చంద్రబాబువి అవగాహనలేని మాటలు. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఆయన ఎలా పనిచేశారో కూడా అర్థం కావడంలేదు' అని చెప్పారు. అమరావతి బాండ్లను తన ఘనతగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'అప్పట్లో 8 శాతం వడ్డీకి రుణాలు వస్తుంటే, చంద్రబాబు 10.3 శాతం వడ్డీకి తెచ్చారు. దీన్ని కూడా ఘనంగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు కాదా? అప్పు భరించేది, చెల్లించాల్సింది ప్రజలే. అమరావతి ప్రజలు కూడా ఈ అప్పులు భారాన్ని మోయాలి. అమరావతి ఇప్పట్లో కాదని చంద్రబాబే చెప్తున్నారు. 2043 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతి పేరుతో దోపిడీ చేయాలన్నది చంద్రబాబు ఎ÷–లాన్. తన అవినీతిని అందమైన కథల ద్వారా ప్రజలకు కన్విన్స్ చేయాలనుకుంటున్నారు. తన దోపిడీ, అవినీతి కోసమే అమరావతిని చంద్రబాబుగా రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఎన్ని కాంట్రాక్టులు అయితే, అంత డబ్బు సంపాదించవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. చంద్రబాబు అబద్దాలకు ఆణిముత్యం. చంద్రబాబు చెప్తున్నదానికీ, జగన్ చెప్తున్నదానికీ మధ్య వ్యత్యాసాన్ని, నిజానిజాలపై ప్రజలు ఆలోచన చేయాలి. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

**పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.**

ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం



చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా– ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# చరిత్రలో దాగి ఉన్న నిజమైన వీరనారి ఝల్కారి బాయి

మందమర్రి, ఏప్రిల్ 04 అక్షర కలం ప్రతినిధి:



దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారిపై వీరోచితంగా పోరాడిన, చరిత్రలో దాగి ఉన్న నిజమైన వీరనారి దళితురాలైన ఝల్కారి బాయి అని, ఆమె త్యాగం అమరమైనదని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ లు తెలిపారు. శనివారం ఝల్కారి బాయి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఝల్కారి బాయి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఝూన్సీ లక్ష్మీబాయి సైన్యంలో మహిళా విభాగాన్ని నాయకత్వం వచ్చిన ఝల్కారి బాయి అచ్చం రాణి లక్ష్మీబాయి లాగానే కనిపిస్తూ, ఆమె ప్రాణాలను కాపాడడానికి తన ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తురాలని తెలిపారు. ఝూన్సీలోని భోజ్ లా గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఝల్కారి బాయి అసాధారణ యుద్ధ విద్యలో నిపుణురాలని, చిన్న వయస్సులోనే గుర్రపు స్వారీ, కత్తిసాము నేర్చుకున్నందని , చిన్నతనంలో అడివిలో చిరుతపులి ని తన చేతి కర్రతో హతమార్చి, తన అసాధారణ ధైర్యాన్ని నిరూపించుకున్నందని తెలిపారు. రాణీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పురణ్ సింగ్ ను వివాహం చేసుకున్న ఝల్కారి బాయి తదనంతర కాలంలో లక్ష్మీబాయి కి సన్నితమైన సైన్యంలో చేరి, దుర్గా వాహిని మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించిందన్నారు. రాణి లక్ష్మీబాయి లాగా ఉండడంవల్ల రాణి ఆమెతో చాలా నమ్మకం ఉంచారని తెలిపారు. 1858లో బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సైన్యం ఝూన్సీని చుట్టూ ముట్టినప్పుడు, లక్ష్మీబాయిని సురక్షితంగా బయటికి పంపి, లక్ష్మీబాయి వేషంలో ఝల్కారి బాయి బ్రిటిష్ సైన్యంతో వీరోచితంగా పోరాడి, చివరకు తన ప్రాణాలను త్యాగం చేసిందన్నారు. దళిత బహుజనుల ఆత్మ గౌరవాన్ని ప్రతీకగా నిలిచినా ఝల్కారి బాయిని భారత ప్రభుత్వం స్మారక స్టాంపులు విడుదల చేసి, గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఓ రవీందర్, టీ దయాకర్ లు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ సమైక్యతకు నిదర్శనం- బిషప్ కర్ణం ధమన్ కుమార్

అక్షర కలం నల్గొండ




రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఐక్యతకు నాంది పలుకుతుందని ఆర్ సి ఎం చర్చ్ నల్గొండ డయాసిస్ బిషప్ కర్ణం ధమన్ కుమార్ అన్నారు. రన్ ఫర్ జీసస్ అనేది ప్రజల సమైక్యతకు నిదర్శనమని అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ డయాసిస్ బిషప్ కర్ణం ధమన్ కుమార్ మాట్లాడుతూ ఐక్యత లేకపోతే ఏది సాధించలేమని, ప్రజలందరూ ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతామని అన్నారు. ప్రజల్ని రక్షించడానికి, ప్రజలపై మానవత్వాన్ని చూపించడానికి దేవుడు ప్రజల కోసం పరిగెత్తాడని,అదే మానవత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రజలంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని, దేవుడు ప్రవచించే మార్గం ఇదేనని అన్నారు. కులాలు, మతాలతో సంబంధం లేకుండా మానవత్వమే ధ్యేయంగా అందరూ ముందుకు సాగాలని, మానవసేవే మాధవసేవ అని అన్నారు. ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ మానవత్వంతో, వ్యవహరిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ ఆమెర్,నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ క్రిస్టోఫర్, బాలస్వామి, జయజీవన్ ప్రకాష్, జేమ్స్, పసల శౌరయ్య, రేఖల భద్రాద్రి,జేపీ ప్రభు చరణ్, ఎస్పీ జయప్రకాష్, పాస్టర్ లవన్ కుమార్, ఎబినేజర్, ఐజాక్ రామ్, జాన్ బాబు, దేవదాస్, సాలమన్, ప్రసాద్ కుమార్, కన్నా డేవిడ్, మోజస్, జాకబ్, లక్ష్మయ్య, ఎలీషా, ప్రవీణ్ కుమార్, అమృత రావు, సాలమన్ రాజు, ప్రదీప్, సామ్యేల్,అబ్రహం,ఆశయ్య, సమర్పన్ కుమార్,సుందర్, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల కష్టాలు

- ఎండ-వర్షాల్లో వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు
- పాత షెల్టర్ ఉపయోగకరంగా లేక, స్థానికులు తక్షణ పరిష్కారం కోరుతున్నారు
- కాలనీలో ఎన్నికలు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని తీసుకురావాలని డిమాండ్







ఉప్పల్, ఏప్రిల్ 04 (అక్షర కలం):

ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్‌లో ఉన్న వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ వద్ద ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు కోసం వేచి ఉండే వారికి సరైన బస్ షెల్టర్ లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నపిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో అయితే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతోంది.స్థానికుల సమాచారం ప్రకారం, మాజీ రాజ్యసభ సభ్యుడు దేవేందర్ గౌడ్ నిర్మించిన బస్ షెల్టర్ ఉన్నప్పటికీ, అది ప్రస్తుతం ఉపయోగించలేని స్థితిలో ఉంది. అధికారులు పట్టించుకోకపోవడంతో "ఉన్నట్టే లేనట్టే"గా మారిందని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించే సమర్థ నాయకత్వం కోసం ఎన్నికలు నిర్వహించాలని వెంకట్ రెడ్డి నగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. పాత బస్ షెల్టర్‌ను మరమ్మతు చేయడంతో పాటు, కొత్త బస్ షెల్టర్ నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# చెన్నూరులో హింసను ప్రేరేపిస్తే ఊరుకునేది లేదు

**మొదటినుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకారం**

**నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లకు శుభాకాంక్షలు**

**క్యాతనపల్లి ఎన్నికలపై మంత్రి వివేక్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04:

చెన్నూరు నియోజకవర్గంలో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల



సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదని, అందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. పాత సుమన్ మాదిరిగా అదే రీతిలో వ్యవహరిస్తే, చెన్నూరు ప్రజలు ఊరుకోరని, మళ్ళీ తగిన గుణపాఠం చెబుతారన్నారు. గత ఎన్నికల్లో బట్టలిప్పి కొడతా అని వాఖ్యాలు చేసినందుకు చెన్నూరు ప్రజలు సుమన్ కు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు తాము కట్టుబడి ఉన్నామని, దానికి నిదర్శనమూ నేటి క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు అని స్పష్టం చేశారు. మొదటి నుంచి తాము ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించామన్నారు. కానీ బాల్క సుమన్, బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని, ఈ క్రమంలోనే తమ కాన్వాయ్ పై దాడి చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చెన్నూరు నియోజకవర్గంలో ఈసారి ఎన్నికలు జరిగాయన్నారు. కానీ బిఆర్ఎస్ హయాంలో బెదిరించి, ఏకగ్రీవాలు చేసి, ఎన్నికలు జరుపుకున్న చరిత్ర బాల్క సుమన్ ది అని విమర్శించారు. బాల్క సుమన్ బెదిరింపు, రౌడీ రాజకీయాలు తాము చేయలేదని, చేయబోమని, అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

# షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

మందమర్రి, ఏప్రిల్ 04 అక్షర కలం ప్రతినిధి:

పట్టణ షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని దొర్ల బంగ్లా ప్రాంతం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని పలు వీధుల గుండా సాగుతూ పాత బస్టాండ్ వద్ద గల ఫ్లైఓవర్ వంతెన వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఏలీయా మాట్లాడుతూ, పట్టణంలోని క్రైస్తవులు, పాస్టర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. క్రీస్తు ప్రపంచ మానవాళి కొరకు సిలువలో ప్రాణం విడిచి, తిరిగి మృత్యుంజయుడై లేచాడని తెలియజేయుటకు, సమాజ ఐక్యతను తెలియజెప్పుటకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ దైవజనులు జాన్ ప్రసాద్, ఆనంద్, విజయ్, జూపాక సాల్మోన్, జెర్మియా, ఉపేందర్ సాల్మోన్ లు పాల్గొన్నారు.



# గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :


దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న మాజీ మంత్రి పువ్వాడ గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవద్దు..




## అశ్విన్ సంచలన వ్యాఖ్యలు.!

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసిన వైభవ్ ఆటతీరుకు అందరూ ఫిదా అయ్యారు. ఈ ప్రదర్శన తర్వాత అతడిని జాతీయ జట్టులోకి 'ఫాస్ట్ ట్రాక్' చేయాలని కొందరు నిపుణులు కోరుతున్నారు. అయితే, తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. వైభవ్‌పై ఇప్పుడే అంచనాల భారం వేయవద్దని సూచించాడు."అతనికి ఇప్పుడే లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా పిల్లాడే. ఒకవేళ ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, వైభవ్ 40 ఏళ్ల వరకు ఆడినా అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ కెరీర్ మిగిలి ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి, సమయం వచ్చినప్పుడు అతనే తన సత్తాతో భారత జట్టులోకి వస్తాడు. అతను టీమ్ ఇండియాకు ఆడటంలో సందేహం లేదు, కానీ అంత తొందర ఎందుకు?" అని అశ్విన్ ప్రశ్నించాడు. తన మాజీ జట్టుపై వైభవ్ చేసిన దాడిని అశ్విన్ కొనియాడాడు. వైభవ్ బ్యాట్ స్పీడ్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని, అతని వద్ద ఉన్న ఆత్మవిశ్వాసం అసాధారణమని పేర్కొన్నాడు. 15 ఏళ్లు నిండిన కొద్ది రోజుల్లోనే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది తన వయస్సును స్కోరు బోర్డుపై చూపించాడని చమత్కరించాడు. "వైభవ్ దాటికి సీఎస్‌కే బౌలర్ల వద్ద సమాధానం లేదు. మైదానంలో వారు పూర్తిగా డీలా పడిపోయారు. రాజస్థాన్ రాయల్స్ ఈ ప్రదర్శన ద్వారా తాము కూడా ఈ టోర్నీలో అత్యంత శక్తివంతమైన జట్టు అని చాటిచెప్పారు" అని అశ్విన్ విశ్లేషించాడు. ఫ్రాంచైజీ క్రికెట్ నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం అనేది పెద్ద సవాల్ అని అశ్విన్ గుర్తు చేశాడు. ఒత్తిడిని తట్టుకోవడం, నిలకడగా రాణించడం, వివిధ పరిస్థితులకు అనుగుణంగా మారడం నేర్చుకోవడానికి సమయం పడుతుందన్నాడు. వైభవ్ లాంటి అరుదైన




ప్రతిభను అతిగా ఒత్తిడికి గురిచేయకుండా, సహజంగా ఎదిగేలా చూడటమే భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు. తొలి మ్యాచ్‌లో ఘనవిజయం సాధించిన రాజస్థాన్ రాయల్స్, ఇప్పుడు తమ రెండో మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ తన జోరును కొనసాగిస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఐపీఎల్ తరహాలోనే ఎంపీఎల్ టీ20 2026 వేలం

మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ కోసం నిర్వహించిన ప్లేయర్స్ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది. మొత్తం 10 ఫ్రాంచైజీలు పాల్గొన్న ఈ వేలంలో 243 మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రముఖ వేలం నిర్వాహకుడు చారు శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియ పూర్తిగా ఐపీఎల్ తరహాలోనే సాగడం విశేషం. ఈసారి లీగ్‌లోకి కొత్తగా రాయల్ నిమార్ ఈగల్స్, మాళ్వా స్టాలియన్స్, ఉజ్జయిన్ ఫాల్కన్స్ జట్లు ప్రవేశించడంతో పోటీ మరింత తీవ్రమైంది. వెంకటేష్, రజత్ పాటిదార్, అనికేత్ వర్మ, ఆశుతోష్ శర్మ వంటి ఎంపీఎల్ 'గ్రేడ్ ఏ' ఆటగాళ్లను తమ జట్లలో చేర్చుకోవడానికి పలు జట్లు పోటీపడ్డాయి. ఐపీఎల్ జట్టు 'ఢిల్లీ డేర్‌డెవిల్స్' స్టార్ ఆటగాడైన ఆశుతోష్ శర్మ ఎంపీఎల్ వేలంలో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఈ ప్లేయర్ కోసం అన్ని జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. 'మల్వా స్టాలియన్స్' జట్టు రూ. 15 లక్షల బిడ్‌ను దాఖలు చేసి, ఆశుతోష్ శర్మను ఈ సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా మార్చింది. ఆ తర్వాతి స్థానాల్లో అక్షత్ రఘువంశీ రూ. 13.80 లక్షలకు, అనికేత్ వర్మ రూ. 13.20 లక్షలకు, శివాంగ్ కుమార్ రూ. 13 లక్షలకు, మంగేష్ యాదవ్ రూ. 12 లక్షలకు, మాధవ్ తివారీ రూ. 10.60 లక్షలకు, సారాంశ్ జైన్ రూ. 9.60 లక్షలకు ('రాయల్ నిమార్ ఈగల్స్' జట్టు ద్వారా) అమ్ముడయ్యారు. కేవలం సీనియర్లే కాకుండా, అండర్-19, దేశవాళీ టోర్నీల్లో రాణించిన యువ ఆటగాళ్లకు ఈ వేలం ఒక బంగారు అవకాశంలా మారింది. కేటగిరీ-సీ, డీలో ఉన్న వర్ధమాన క్రికెటర్లను సైతం జట్లు మంచి ధరలకు కొనుగోలు చేశాయి. ముంబై ఇండియన్స్, ఆర్సీబీ వంటి ఐపీఎల్ జట్లలో ఆడిన అనుభవం ఉన్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ సంవత్సరం మధ్యప్రదేశ్ క్రికెట్ లీగ్ లో మూడు కొత్త జట్లు చేరాయి. ఇవి మల్వా, నిమార్, ఉజ్జయిని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అదనంగా, రెండు కొత్త మహిళల జట్లు కూడా చేరాయి.ఎంపీసీఏ అధ్యక్షుడు మహానార్యమన్ సింధియా వేలం ప్రక్రియను ప్రారంభించారు. ఫ్రాంచైజీ యజమానులను, హాజరైన వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ, మధ్యప్రదేశ్‌లో క్రికెట్ ప్రతిభను గుర్తించడానికి, వారికి ఒక వేదికను కల్పించడానికి ఎంపీఎల్ ఒక అద్భుతమైన మాధ్యమంగా పరిణమించిందని ఆయన పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

### రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.





# రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# దళారుల పాలవుతున్న రైతుల కష్టం

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీడీపీ డిమాండ్

## హుజూర్ నగర్ ఆర్డీవోకు వినతి

**అక్షరకలం హుజూర్ నగర్**



రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిటుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ సూపరెంట్ సురేందర్ రెడ్డి కి అందించిన అనంతరం వారు మాట్లాడారు. యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40 శాతం వరకు వరి కోతలు కోయడం అయిపోయాయని, అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇదే అదునుగా భావించి మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లితెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిషి డెంటల్ క్లీనిక్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## నాణ్యమైన వైద్యం అందించాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**అక్షర కలం బీబీనగర్**



బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి రోడ్డు లో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అనూష ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రిషి డెంటల్ క్లినిక్" ను శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి , స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పింగల్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందించి మంచిపేరు తెచ్చుకోవాలని డెంటల్ క్లీనిక్ వైద్య బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచి పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిటీసీ గోలి



నరేందర్ రెడ్డి , నాగరాజ , పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ మోయిన్ , అంబెపు బాలరాజు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అనూష, క్లీనిక్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ 'అటెండెన్స్' తిప్పలు

## ఎండలో ఎంజీఎన్ఆర్ఈజీఏ కూలీల నిరీక్షణ

## సమస్య పరిష్కరించాలని అధికారులకు విన్నపం

**అక్షరకలం దేవరకొండ**



ఉపాధి హామీ పథకం పేదవాడి ఆకలి తీర్చాలి.. కానీ సాంకేతిక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం తోడు కావడంతో కూలీల కడుపు కొడుతున్నాయి. డిండి మండల పరిధిలోని డాక్య తండా, పెద్ద తండా, బొల్లనపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పని ఉన్నా.. అటెండెన్స్ పడకపోవడంతో కూలీలు ఎండలో గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడింది.

### క్షేత్రస్థాయిలో సమస్య ఇదే..

ప్రస్తుతం బొల్లనపల్లి గ్రామ పరిధిలోని వ్యాట్ (సిసిటి), ఐపీఎల్ గుట్ట చుట్టూ కందకాలు తవ్వే పనులను కూలీలు చేపట్టారు. నిప్పులు చెరిగే వేసవి ఎండలో ఉదయాన్నే పనులకు వస్తున్న కూలీలకు ఆన్‌లైన్ అటెండెన్స్ (ఎన్ ఎం ఎం ఎస్ ) నమోదు కాకపోవడం శాపంగా మారింది. నిబంధనల ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్ తన మొబైల్ ఫోన్ ద్వారా పని ప్రదేశంలోనే కూలీల ఫోటోలు తీసి హాజరు నమోదు చేయాలి. అయితే, సాంకేతిక సమస్యల వల్లనో లేదా ఇతర కారణాల వల్లనో అటెండెన్స్ నమోదు కాకపోవడంతో కూలీల శ్రమ వృథా అవుతోంది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న తరుణంలో, పని ముగించుకుని ఇంటికి వెళ్లాల్సిన సమయంలో కూడా అటెండెన్స్ కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో హాజరు నమోదు కాకపోతే చేసిన పనికి వేతనం రాదనే ఆందోళనలో కూలీలు ఉన్నారు. ఫోన్లలో సిగ్నల్ అందకపోవడం లేదా యాప్ సర్వర్ పని చేయకపోవడంతో గంటల కొద్దీ సమయం వృథా అవుతోంది.

### సమస్య ను పరీక్షరించాలి....

పొట్టకూటి కోసం ఈ ఎండలో కష్టపడుతున్నాం. పని చేసినా అటెండెన్స్ పడకపోతే మా పరిస్థితి ఏంటి? అధికారులు స్పందించి ఈ ఆన్‌లైన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. మాకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని డాక్య తండా, బొల్లనపల్లి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సరైన దిశానిర్దేశం చేయాలని, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ

## మహనీయుల జయంతి ఉత్సవాలను పండుగలా జరుపుకోవాలి

## అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు వెంకారెడ్డి



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఎప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి లతో కలిసి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్రిల్ 5 న జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఎప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు, మరియు ఎప్రిల్ 14 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. ప్రజలంతా మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరై ఒక పండుగలా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ కష్టాలకు 'చెక్'

## కట్టెల పొయ్యితో ఇడ్లీ బండి వ్యాపారి సరికొత్త ప్రయోగం

## వారం రోజుల్లోనే 'స్వదేశీ' పొయ్యి సిద్ధం

## 20 ఏళ్ల అనుభవం.. వినూత్న ఆలోచన

**అక్షరకలం దేవరకొండ**

నానాటికి పెరిగిపోతున్న గ్యాస్ ధరలు, సిలిండర్ల కొరత సామాన్య వ్యాపారుల నడ్డి విరుస్తున్నాయి. ఈ కష్టాలను చూస్తూ కూర్చోకుండా, వినూత్నంగా ఆలోచించి తన సమస్యకు తానే పరిష్కారం వెతుక్కున్నారు దేవరకొండకు చెందిన ఓ చిరు వ్యాపారి. తన మేధస్సుకు పదును పెట్టి సొంతంగా కట్టెల పొయ్యిని తయారు చేసి, గ్యాస్ ఖర్చును ఆదా చేయడమే కాకుండా నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవరకొండ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం పక్కన గత 20 ఏళ్లుగా గుర్రం శేఖర్ ఇడ్లీ, దోశ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో డొమెస్టిక్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడం,



కమర్షియల్ సిలిండర్లు వాడితే అధికారుల వేధింపులు, ధరల భారంతో వ్యాపారం సాగించడం కష్టంగా మారింది. ఈ క్రమంలో వ్యాపారాన్ని మూసివేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. గ్యాస్ అవసరం లేకుండా కట్టెలతోనే రుచికరమైన ఇడ్లీలు, దోశలు తయారు చేసేలా శేఖర్ స్వయంగా ఒక కట్టెల పొయ్యిని డిజైన్ చేశారు. దీనికోసం అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేసి, కేవలం వారం రోజుల్లోనే ఈ పొయ్యిని తయారు చేయడం విశేషం. దీనివల్ల గ్యాస్ ఖర్చు భారీగా తగ్గడమే కాకుండా, కట్టెల పొయ్యిపై వండిన పదార్థాలు మరింత రుచిగా ఉంటున్నాయని వినియోగదారులు కితాబిస్తున్నారు. చిరు వ్యాపారులకు గ్యాస్ ఖర్చు భారంగా మారింది. అందుకే ఈ కట్టెల పొయ్యిని తయారు చేశాను. ఎవరైనా చిరు వ్యాపారులకు ఇలాంటి పొయ్యి కావాలంటే తక్కువ ఖర్చుతోనే తయారు చేసి అందిస్తాను. అని శేఖర్ ధీమాగా చెబుతున్నారు. శేఖర్ పట్టుదలను, ఐడియాను చూసి స్థానిక టిఫిన్ ప్రియులు 'శభాష్ శేఖర్' అంటూ అభినందిస్తున్నారు.

# గోధుమల పంపిణీ హైదరాబాద్‌కే పరిమితం చేయడం అన్యాయం: కాసాల వెంకట్ రెడ్డి

**అక్షరకలం, చండూరు**

రేషన్ కార్డు కలిగివున్న రాష్ట్ర పేద ప్రజలందరికీ గోధుమలు పంపిణీ చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి కేవలం హైదరాబాద్ పరిధికి మాత్రమే గోధుమలు పంపిణీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గడిచిన రెండున్నర సంవత్సరాలుగా గత ప్రభుత్వ విధానాన్ని అవలంబిస్తూ హైదరాబాద్ ప్రజలకు మాత్రమే గోధుమలు పంపిణీ చేస్తుందని ఇది సమంజసం కాదని నల్గొండ జిల్లా మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు , బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చండూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతినెల, ప్రతి కార్డుపై అందించేటి సబ్సిడీ గోధుమలను రాష్ట్రమంతటా సప్లై చేయలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు బియ్యం తో పాటుగా గోధుమలు, చక్కర, చింతపండు, కారం, పసుపు, ఉప్పు, వంటనూనె, కందిపప్పు వంటి 9 రకాల వంట సరుకులు పట్నం, పల్లె అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు



# శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**అక్షర కలం ; చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలో పెద్దకాపర్తి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయం నూతన కమిటీ నీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో అర్చకులు ఏలేశ్వరం అమరేష్, గౌరవ అధ్యక్షులుగా రవీందర్ గుప్తా, అధ్యక్షులుగా నారాయణ మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులుగా చింతకింది తిరుమలయ్య, ఏర్పుల మల్లేశ్వరి, మరి తిరుమల్ రెడ్డి కార్యదర్శిగా నీలకంఠం నరేష్ , కోశాధికారిగా నారాయణ రమేష్ డైరెక్టర్లు గా ఏర్పు లక్ష్మమ్మ, పొట్లపల్లి వెంకటేశం, గుజ్జరీయాదగిరి, కుర్రు సత్తయ్య, ఏదుల లక్ష్మి ,మోర రాములు, గుండబోయిన నరసింహ ,ఏర్పుల శ్రీలత, చింతకింది లింగయ్య , సత్తయ్య, తోటకూరి మారయ్య , కుర్రు ఈదయ్య, ఈరటి యాదయ్య, తొలిసూరి అంజయ్య, ఊట్కూరి నరసింహ ,నల్లవెల్లి బుచ్చమ్మ, ఏర్పుల లక్ష్మమ్మ లో ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని అభివృద్ధి దిశగా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# రైలు కిందపడి యువకుడి మృతి

**అక్షర కలం : చిట్యాల**

నిరుద్యోగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఉన్నత చదువులు చదివినా, ఆశించిన కొలువు దక్కలేదన్న మనస్తాపంతో ఓ యువకుడు రైలు కిందపడి ఈ హృదయవిదారక సంఘటన నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ?చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన కొండకింది హరీష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు. చదువు పూర్తి చేసిన తర్వాత మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబాన్ని ఆదుకోవాలని కలలు కన్నాడు. అయితే, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన స్థాయిలో ఉద్యోగం రాకపోవడంతో గత కొంతకాలంగా హరీష్ తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ?ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెందిన హరీష్ రెడ్డి, నార్కట్‌పల్లి శివారులో రైలు కిందపడి ప్రాణాలు విడిచినట్టు స్థానికులు తెలియజేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ

## --ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు




**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణంలో 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ శనివారం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు జెండా ఊపి ర్యాలీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక రక్షకుడు, శాంతి దూత అయిన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ, సోదరభావంతో ముందుకు సాగుతున్న క్రైస్తవ సోదరులందరికీ ఆమె ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి స్థాపనే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ చర్చీల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు, కన్వీనర్లు మరియు భారీ సంఖ్యలో యువత, భక్తులు పాల్గొన్నారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో ఏసుక్రీస్తు నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**అక్షరకలం కోదాడ**

కోదాడ బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చే శనివారం కోర్టు ఆవరణలో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ అధికారి మాధవరపు రామకృష్ణ లు ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి షేక్ జాని పాషా, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస నాయుడు, కోశాధికారి కోదూరు వెంకటేశ్వరరావు, క్రీడలు ఒ సాంస్కృతిక కార్యదర్శి వెంకటాచలం, మహిళా ప్రతినిధి వి. ధనలక్ష్మి, ఈసీ సభ్యులు షేక్ రంజాన్ బాషా, టి. సీతారామరాజు, బి. దుర్గ, పి. హేమలత, షేక్ నాగుల్ పాషా, పి. హనుమంతరావు, బి. శ్రీనివాసరావు, సి. హెచ్. పెద్దబ్బాయ్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు పలువురు న్యాయవాదులు శాలువా పూల బొకేలతో అభినందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతన కోర్టు భవనం త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేయడంతో పాటు న్యాయవాదుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# పురుగుల మందు డబ్బతో రైతుల ఆందోళన

**అక్షరకలం కోదాడ**

కోదాడ పట్టణంలోనీ శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బతో ఆందోళనకు దిగారు. శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో తొక్కించారని వారు ఆరోపించారు. ఈ ఘటన లో వెనుక బిక్షమా రెడ్డి ఉన్నాడని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశాడని బాధిత రైతులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికోచ్చే పోలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుల మందు డబ్బల తో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పుడు చేతికి వచ్చిన పంట పొలాన్నే తొక్కించారు. ఎవరూ లేని సమయంలో మాపై కూడా దాడులు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పంట పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హౌస్ అరెస్ట్

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగ్రహం

**అక్షరకలం దేవరకొండ**



సీఐడీ కార్యాలయ ముట్టడి నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్ చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఐడీ విచారణల పేరుతో ప్రతిపక్ష నాయకులను వేధిస్తున్నారని, ఇలాంటి అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం, కేవలం అరెస్టులు మరియు రాజకీయ కక్షసాధింపు చర్యలతోనే కాలం గడుపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పబ్బం గడుపుకోవడం మానేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ హౌస్ అరెస్ట్ సమాచారం తెలియడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద ఎత్తున ఆయన నివాసం వద్దకు చేరుకుని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

# గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ విద్య చేరువ కావాలి

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి.

## ఘనంగా హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

**అక్షర కలం కోదాడ**








నగరాలకు దీటుగా విద్యా ప్రమాణాలతో కోదాడలో హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన పాఠశాల ప్రథమ వార్షికోత్సవానికి వారు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు గత మూడు దశాబ్దాలకు పైగా నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని అన్నారు. వారి బాటలోనే ముత్తినేని పృథ్వీ రమణరావు సామాజిక దృక్పథంతో ఈ విద్యాసంస్థను స్థాపించి, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, భరత రావు లు మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థుల్లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దాని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ చైర్మన్ ముత్తినేని పృథ్వీ రమణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**అక్షర కలం**



రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సూచించారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అధ్యక్షతన నేషనల్ హీట్ రిలేటెడ్ ఇల్లినెస్ అండ్ డెత్ సర్వే లైన్స్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశుసంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ కాలుష్య నివారణ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టరేట్ ఐడీఓసీ మినీ మీటింగ్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ వడదెబ్బ వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు, త్రీ-మెన్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, పరీక్షా కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డులు, బస్ స్టాండ్లు, పోలీస్ స్టేషన్లు, లేబర్ అడ్డాలు, నిర్మాణ ప్రదేశాలు, జిల్లా లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.. లైన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదంలో ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారిని ముందుగానే గుర్తించి వారికి తగిన జాగ్రత్తలపై ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మధ్యాహ్నం సమయంలో అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని, తరచుగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీరు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించాలని తెలిపారు. పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లను శుభ్రపరచి నీరు నింపాలని అధికారులను ఆదేశించారు. సురక్షిత తాగునీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని, నీటి కాలుష్యాన్ని నివారించాలని, మిషన్ భగీరథ లేదా వాటర్ బోర్డు ద్వారా సరఫరా చేసే నీటిని పరీక్షించిన తర్వాతే వినియోగంలోకి తేవాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లు, అలాగే పశుసంరక్షణకు సంబంధించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ జిల్లా లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఇప్పటికే వాటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపడం జరిగిందని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కావలసిన వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. వేసవి కాలం లో వడదెబ్బను నివారించడాని అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశుసంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ కాలుష్య నివారణ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భువనగిరి లో శునకాల నియంత్రణ సంపూర్ణంగా జరగాలి

## నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ప్రజలు డిమాండ్

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి లో శునకాల బెడద అధికంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల పట్టణంలోని తారకరామ నగర్ కు చెందిన ప్రియాన్ష్ అనే బాలున్ని కుక్కలు దాడిచేసి కన్నుగుడ్డు పీకేసాయి. అదేరోజు ఆర్బీ నగర్ కు చెందిన ఇద్దరు పిల్లల పై కుక్కలు దాడిచేసి గాయ పరిచాయి. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అధికారులతో హుటాహుటిన సమావేశం ఏర్పాటు చేసి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు నాలుగు రోజుల పాటు కుక్కలను పట్టుకోవడం, వాటి నియంత్రణకు స్టెరిలైజేషన్(జనన నియంత్రణ) చేయడం జరిగింది. నాలుగు రోజుల తర్వాత పరిస్థితి మొదటికే వచ్చిందని, కుక్కల బెడద యదావిధిగా కొనసాగుతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని తారక రామ నగర్ మరియు ఆర్బీ నగర్ లలో మాత్రమే కుక్కలను నియంత్రణ చేస్తే సరిపోతుందా? మిగిలిన అన్ని వార్డుల్లో నియంత్రణ చేయాల్సిన అవసరం లేదా? అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. భువనగిరి పట్టణంలోని అన్ని(35 వార్డుల్లో ) వార్డుల్లో కుక్కల నియంత్రణ జరగాలని, కుక్కలను పట్టణం నుండి పూర్తిగా దూరం ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం గతంలో కుక్కల నియంత్రణ కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈసారి ప్రభుత్వం కుక్కల నియంత్రణ కోసం పది లక్షల రూపాయలు కేటాయించిందని తెలుస్తోంది .ఆ నిధుల్ని కూడా దుర్వినియోగం చేయకుండా, సక్రమంగా ఖర్చు చేయాలని, కుక్కల బెడద ను పూర్తిగా తగ్గించాలని అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వీధి కుక్కల దాడిలో ఘోరంగా గాయపడిన దూడ



బహుళ శస్త్ర చికిత్సలతో ప్రాణం కాపాడిన డాక్టర్ పెంటయ్య

విచక్షణా రహితంగా పద్ద దూడ పొట్ట, చెవులు, తోక కొరికి తినేసిన కుక్కలు

సకాలంలో బహుళ



## శస్త్రచికిత్సలతో నిలిచిన దూడ ప్రాణాలు

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణంలోని షిర్డీ సాయినగర్ లో పశు యజమాని మణికంత ఉపాధికోసం గేదెల్ని పెంచుకుంటున్నాడు. తెల్లవారుజామున వీధికుక్కల గుంపు మూకుమ్మడిగా నాలుగు నెలల వయస్సున్న పద్ద దూడ పై దాడి చేసి రెండు చెవులు, తోక తో పాటు గా పొట్ట భాగాన్ని సైతం అత్యంత క్రూరంగా, విచక్షణారహితంగా చీల్చి చర్మం, మాంసం, సగం అరల పొట్టని కొరికి తీసేయడం తో అరల పొట్టనుండి కసరు బైటకు వచ్చి పొత్తికడుపులోకి పేరుకుపోయింది. అలా పొట్ట ఉబ్బి ఆయాసం ఒకవైపు రక్తం కారుతున్న గాయాలతో ఉన్న దూడను అత్యవసర వైద్యంకోసం ఉదయం ఏడుగంటలకే స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ కి ఫోన్ చేయగా తక్షణమే దూడను ఆసుపత్రికి తరలించమని సూచించారు. వెంటనే ప్రాథమిక పశు వైద్యశాల కు చేరిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య దూడ వచ్చేసరికి శస్త్ర చికిత్సకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దూడ ఆసుపత్రికి వచ్చిన వెంటనే తొలుత పొట్టలో నుండి కసరు తొలగించి, మిగిలిపోయిన అరలపొట్ట చిందరవందర అంచులను కత్తిరించి అతికష్టం మీద కుట్లతో అరలపొట్టను అతికించారు. అనంతరం కండరాలను కలపడానికి వీలులేకుండా కుక్కలు కొరికి తినేయడంతో మిగిలిపోయిన మాంసం పీలికలను జతచేసి కుట్లు వేశారు. అలాగే కుక్కలు తినేయగా మిగిలిన చర్మాన్ని సరిచేసి పొట్టను కుట్లతో మూసివేశారు. అనంతరం కుక్కలు కొరికి తినేసిన రెండు మొండి చెవులను డ్రెస్సింగ్ చేసి కట్టు వేసి, తినగా మిగిలిన మొండి తోకకు కుట్లు వేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. పొద్దు పొద్దున 7 గంటలకు ప్రారంభించిన దూడ ఆపరేషన్ 12 గంటలవరకు ఏకధాటిగా 5 గంటల పాటు , 5 రకాల శస్త్రచికిత్సలతో దూడకు పోస్తున్న ప్రాణాన్ని. వైద్యం కోసం వచ్చిన జంతు యజమానులు అబ్బురంగా తిలకించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పశువుల యజమానులు పశువులను కొట్టాల్లోనే కొట్టివేయాలని, కుక్కల అరుపులు వినిపిస్తే తక్షణమే చేతి కర్రల రక్షణ సహాయంతో బైటకు రావాలని, అలాగే వీది కుక్కలకు ఇండ్లముందు ఆహారం ఇవ్వకూడదని, ఎవరైనా కుక్కలకు ఆహారం ఇవ్వాలని అనుకుంటే ఊరికి దూరంగా ఖాళీ ప్రాంతాల్లో ఏర్పాటు చెయ్యాలని సూచించారు. శస్త్రచికిత్స లో కోదాడ మండల పశువైద్యాధికారి డా. విజయ మధు, సంచార పశువైద్యశాల పశువైద్యాధికారి డా. వినయ్ సిబ్బంది కరుణ్, రాజేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



అక్షరకలం కోదాడ

ప్రజాసేవ చేయటంలో ఎప్పుడు ముందుండే కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మరోకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటలకు విజయవాడ నుండి హైదరాబాద్ వైపుకు వాటర్ బాటిల్ ల లోడుతో వెళ్తున్న మినీ ట్రాలీ వాహనం మునగాల మండలం ముకుందాపురం గ్రామం వద్ద ఒకసారిగా వెనక టైరు పగిలి పోవడంతో ట్రాలీ అదుపుతప్పి బోల్తా కొట్టింది,మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ తనిఖీ లో భాగంగా అటువైపుగా వెళ్తున్న మార్కెట్ చైర్ పర్సన్ పడిపోయిన ట్రాలీని స్వయంగా అక్కడున్న వాహనదారులు స్థానికుల సహాయంతో బోల్తా కొట్టిన వాహనాన్ని లేపి రోడ్డు పక్కకు జరిపి చల్లాచదురుగా హైవేపై పడ్డ వాటర్ బాటిల్ కాటన్ లను తీసివేసి రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రమాదంలో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అతనికి ధైర్యం చెప్పారు. మహిళా చైర్మన్ అయినప్పటికీ రాత్రి వేళలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయటం పట్ల అక్కడున్న స్థానికులు వాహనదారులు చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ ల ను అభినందించారు.

## జుర్రు రాములు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామ పాలకవర్గం

అక్షర కలం బీబీనగర్



బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కీర్తిశేషులు జుర్రు రాములు కుటుంబానికీ, గూడూరు గ్రామ పాలక వర్గం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపి గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున 11000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు భాషబోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, తోరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, బింగి సంజయ్ కుమార్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు పాల్గొన్నారు.

## అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం



అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండలంలోని జమీలాపేట గ్రామంలో అనారోగ్యంతో పంపరి దానయ్య ఇటీవల అకాల మరణం చెందారు. కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడానికి గ్రామ పాలకవర్గం మరియు కాంగ్రెస్ పార్టీ తరపున 20 వేల రూపాయలు మరియు 25 బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి మహేందర్, ఉప సర్పంచ్ తిప్రబోయిన బాలమణి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బార్ల మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మిడి సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల పాండురంగశీ గౌడ్ వార్డు సభ్యులు కోరిమిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, నడుంపల్లి గోపాల రాజు, చినాల సత్యమ్మ సుదర్శన్ యాదవ్, గడ్డం అరుణ బాలరాజ్, బండారి సురేష్, మాజీ ఉపసర్పంచ్ తిప్రబోయిన శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బార్ల వెంకటరెడ్డి నడింపల్లి శివరామ రాజు, మిరపకాయల బాల్ నరసింహ, నడిమింటి రాజు, చీనాల మచ్చేందర్ యాదవ్, పంపరి సుధాకర్, పంపరి రామకృష్ణ ,పంపరి సురేష్, పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం

అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో వెంబావి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గుండెబోయిన అలివేలు వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం పై పలు సూచనలు ఆమె చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి గర్భిణీ , బాలింత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గుణగంటి బిక్షపతి గౌడ్, ఆశా వర్కర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ సునీత, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...



# తిరుమలగిరి సాగర్ రైతులకు "పట్టా" భిషేకం

### పెండింగ్ భూములకు త్వరలోనే పట్టాలు

### 30 ఏళ్ల నిరీక్షణకు తెర

### అటవీ భూములకు డి - ఫామ్ పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి డిమాండ్

### సాగర్ పరిధిలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### కలెక్టర్‌తో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సమీక్ష





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగ్ లో ఉన్న ఫారెస్టు భూములకు త్వరితగతిన డి - ఫామ్ పట్టాలు ఇవ్వాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి కోరారు. శనివారం నాగార్జునసాగర్ లోని విజయ విహార్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగ్ భూముల సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ టీ సాగర్ మండలంలో దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా అటవీ భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులకు డి - ఫామ్ పట్టాలు ఇవ్వాలని, అసైన్మెంట్ భూముల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫారెస్ట్ భూములకు డి-ఫామ్ పట్టాలిచ్చే ప్రక్రియ కొనసాగుతున్నదని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ భూముల పై ప్రస్తుతం ఉన్న వారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని,గ్రామ స్థాయిలో సర్వే నిర్వహించి, గ్రామ సభల ద్వారా ధృవీకరణ చేపడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు సుమారు 12,000 ఎకరాల భూమి సర్వే పూర్తయిందన్నారు. సర్వే నంబర్ల ఆధారంగా రికార్డులు సిద్ధం చేస్తున్నామని వివరించారు.రైతుబంధు వంటి పథకాలు దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో చొరవ తీసుకోవడం జరిగిందని చెప్పారు.ఫారెస్టు భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు, సిబ్బంది త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో ఉన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక షెడ్యూల్

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక,99 రోజుల కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలపై జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో శనివారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ఎప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేసారు. ఎప్రిల్ 6 న ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే, 7 న వరల్డ్ హెల్త్ డే, 8 న సేఫ్ మదర్ డే, 9న ఎయిడ్స్ అవగాహన, నివారణ దినం, 10 న ఆయుష్ అండ్ హోమియోపతి దినోత్సవం, 11 న డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్కానింగ్ డే, ను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, డి సీ హెచ్ ఎస్ డాక్టర్ ఎం ఎస్ చిన్నా నాయక్, భువనగిరి జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ రాజేంధర్, జిల్లా హోమియో వైద్యాధికారి డాక్టర్ సద్గుణ, ఆయుర్వేద వైద్యాధికారి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పి. కవిత, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, డిసిగ్నేటెడ్ నోడల్ ఆఫీసర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నల్గొండ రవికుమార్, మరియు పి ఆర్ అండ్ ఆర్ డి , ఆర్ అండ్ బి, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి, టి జి ఎం ఎస్ ఐ డి సి శాఖలకు చెందిన కార్యనిర్వాహక ఇంజనీర్లు పాల్గొన్నారు .

06.04.2026 (మొదటి రోజు--1)

"ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే" సందర్భంగా ఆహార కల్తీపై ప్రజల్లో అవగాహన పెంపు కోసం ఉదయం 6:30 గంటలకు భువనగిరి పాత బస్ స్టాండ్ నుండి వినాయక చౌరస్తా ద్వారా జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు ఈట్ రైట్ వాక్ మరియు అవగాహన ర్యాలీ నిర్వహించేందుకు స్ట్రీట్ ఫుడ్ విక్రేతలు, రిటైలర్లు, హోల్‌సేలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, తయారీదారులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, వినియోగదారుల సంఘాలు మరియు ప్రభుత్వ అధికారులతో సమగ్ర ఏర్పాట్లు చేయాలని గౌరవ అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" ద్వారా పాలు, తేనే నూనె, మసాలా పదార్థాలు మరియు మిఠాయిలలో కల్తీ పరీక్షలు ఎలా నిర్వహించాలో ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేసి, రాపిడ్ టెస్టింగ్ కిట్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 1:30 నుండి 2:30 గంటల వరకు లైసెన్స్ మేళా నిర్వహించగా, మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రభుత్వ సంస్థలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి ఆలయం (ఈట్ రైట్ టెంపుల్) ఎయిమ్స్ మరియు ఇతర ప్రాంతాల ఫుడ్ వెండర్లకు ఫోస్టాక్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేయాలని, సాయంత్రం 4:30 గంటలకు సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ శాఖతో పాటు పోలీస్, మున్సిపల్ మరియు ఇతర లైన్ డిపార్టుమెంట్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.



## ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయండి

### –అధికారులకు సిపిఐ వినతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ మంగళ పూడి వెంకటేశ్వర్లుకు శనివారం ఈ మేరకు –వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు –ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని ఆయన తెలిపారు. రెండవ పంటగా సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిర్చితో పాటు ఇతర పంటలకు ఈనెలాఖరు వరకు సాగునీరు అవసరం ఉందన్నారు. వారబంధి లేదా నీటి విడుదల పరిమాణాన్ని తగ్గిస్తే చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఏప్రిల్ చివరి వరకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి సిఈ స్పందిస్తూ నీటి అవసరాలు ఉన్న మాట వాస్తవమేనని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈనెలాఖరు వరకు సాగునీటిని –అందించే ప్రయత్నం చేస్తామని, పంటలను కాపాడతామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు నంబూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9-00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇందిరానగర్ స్మశాన వాటిక స్థల పరిశీలన చేసిన డిఆర్ఓ వీరబాబుతో ప్రజాప్రతినిధులు.

అక్షర కలం /ఇల్లెందు.

ఇల్లందు పట్టణ శివారు ప్రాంతమైన ఇందిరానగర్ గ్రామపంచాయతీ స్థలంలో ఫారెస్ట్ అధికారులు దహన సంస్కారాలు చేయనీయకుండా ఇబ్బందుల గురి చేయడంతో ప్రజలు ఈ విషయాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు ఫిర్యాదు చేసి స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫారెస్ట్ అధికారి డిఆర్ఓ వీరబాబుతో మాట్లాడి ప్రజా ప్రతినిధి బృందాన్ని ఫారెస్ట్ అధికారుల వద్దకు పంపారు. వివాద స్మశాన వాటిక కు సంబంధించి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం ఇల్లందు ఫారెస్ట్ డిఆర్ఓ వీరబాబు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత లు శనివారం సాయంత్రం ఫారెస్ట్ జిపి మధ్య నెలకొన్న వివాద స్థలాన్ని పరిశీలించారు. ఫారెస్ట్ అధికారులు ప్రజా ప్రతినిధుల బృందం స్థల పరిశీలన చేసిన అనంతరం ఫారెస్ట్ అధికారులు దహన కార్యక్రమాలు చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకాటి భార్గవ్, ఎమ్మెల్యే పి ఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి ఔదార్యం చాటుకున్న తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు

### సరోజిని వృద్ధాశ్రమానికి భారీ వితరణ

అక్షర కలం / భద్రాచలం



బూర్గంపాడు మండలం ఇరవెండికి చెందినతాళ్లూరిపంచాక్షరయ్యచారిటబుల్ ట్రస్టు మరోసారి ఔదార్యం చాటుకుంది. భద్రాచలంలోనిసరోజిని వృద్ధాశ్రమానికిఐదులక్షలరూపాయల వ్యయంతో పది కెవి సోలార్ విద్యుత్తుసౌకర్యాన్నిఏర్పాటుచేసింది. తాళ్లూరి పంచాక్షరయ్యచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గతంతోలనే ఆశ్రమం భవనం నిర్మించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.తాజాగా సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేసి తమ మంచి మనసును చాటుకున్నారు. ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మనవడు ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ – నీలిమ దంపతుల కుమారుడు సాయిపంచాక్షర్ తన మొదటి నెల వేతనం నుంచి ఐదు లక్షల రూపాయల వ్యయంతో పది కెవి సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేయించారు.సాయిపంచాక్షర్ చిన్నతనంనుంచేసమాజసేవపైతనకు ఉన్న మక్కువను చాటుకున్నారు. తమసొంతగడ్డమీదఅభివృద్ధికార్య( కమాలకుచేయూతన ౹అందిస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తును శనివారం లాంఛనంగా ప్రారంభించారు.ఆశ్రమానికి భారీ వితరణ అందించినట్రస్టుబాధ్యులకు ఆశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ తాళ్లూరి.పంచాక్షరయ్య, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి. జయశేఖర్– నీలిమ, దంపతులు, తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి. వంశీకృష్ణ,బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ చైర్మన్ బిక్కసాని.శ్రీనివాసరావు,భద్రాచలం సర్పంచి పూనెం.కృష్ణ,అడుసుమిల్లి. జగదీశ్,పల్లంటి.దేశప్ప,మోతుకూరి. వీరయ్య,బొడ్డపాటి.రామారావు, చావా.లక్ష్మీనారాయణ,జలగం. చంద్రశేఖర్,ఆశ్రమం నిర్వాహకులు సరోజిని,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ఏప్రిల్/మే 2026లో నిర్వహించనున్న ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ (టాస్) పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్లో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, మెడికల్ కిట్ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ



బృందాల నియామకం, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణపై సంబంధిత శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్లు అనుమతించకూడదని ఆదేశించారు. ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ (టాస్) పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 27 వరకు నిర్వహించబడతాయనీ, ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని, జిల్లాలో మొత్తం 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ,అందులో ఎస్ఎస్సి పరీక్షలకు 10 కేంద్రాలు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షలకు 2,692 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 5,065 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో విద్య, పోలీస్, పోస్టల్, టీజీఆర్టీసీ, వైద్య ఆరోగ్య, ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్, ఇంటర్మీడియట్ మరియు రవాణా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరం

### విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు

### ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### విలేకర్ల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు

### డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరమని,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన




విలేకరుల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థుల విద్యా భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయని,విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల్లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అనేక రోజులుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని గడువులు పెడుతూ కాలం గడుపుతున్నాయి, కానీ నిధులు మాత్రం రిలీజ్ చేయడం లేదని ఆవేదన వెల్లబుచ్చారు.సహజంగాప్రభుత్వాలు తమ బాధ్యత విస్మరించిన సందర్భంలో కోర్టులు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యహరించేలాగా ఆదేశాలు ఇస్తుంటాయని కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులపై భారం కలిగించేలా తాజా ఆదేశాలు ఉన్నాయని, తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన (ఏప్రిల్ 03 ) తాజా తీర్పు విద్యార్థులలో గందరగోళం కలిగించిందని,ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానని వాగ్దానం చేసిన ఫీజు రీయింబర్స్ ప్రభుత్వం ఇవ్వకపోతే ముందస్తుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రైవేట్ కలశాల యాజమాన్యాలకు అనుమతి ఇవ్వడం అంటే పేద విద్యార్థుల విద్యపై భారం మోపడమే అవుతుందని విమర్శించారు.గౌరవ కోర్టు ఈ తీర్పు ను సమీక్షించి, ప్రభుత్వం హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవలసిన కోరారు. రాష్ట్రంలో సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి. దఫా దఫాలుగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదని, దీని వలన లక్షలాది విద్యార్థుల విద్యా భవిష్యత్ గందరగోళంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.. దేశ అభివృద్ధికి కీలకమైన మానవ వనరులు మీద, విద్యా రంగం మీద ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యహరించేలగా, రాజ్యాంగం విద్యార్థులకి కల్పించిన హక్కులు పరిరక్షించేలా, ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పాలన చేసే విధంగా గౌరవ న్యాయస్థానాలు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్,జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాము, జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను అదుపు చేయలేని మోదీ దిగిపోవాలి.

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి,

అక్షర కలం / భద్రాచలం

ట్రంపు చెప్పుచేతల్లో భారత దేశ పాలనను పెట్టి గ్యాస్ పెట్రోలియం ధరల పెరుగుదలకు కారణమైన మోదీ గ్యాస్ పెట్రోలియం ధరలను అదుపు చేయలేకపోతే ప్రధానమంత్రి పదవి నుండి దిగిపోవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి హెచ్చరించారు.ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం కారణంగా గ్యాస్ రేట్లు పెంచామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చర్ల రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి,ఎన్డీఏ, ప్రభుత్వం ఇటీవల కాలంలో కమర్షియల్ సిలిండర్ ల మీద వరుసగా రేట్లు పెంచుతూ పదహారు వందలు ఉన్న సిలిండర్ ని రెండు వేల మూడు వందలు పెంచడం జరిగినదిఅన్నారు.గృహఅవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లను వేయి రూపాయలకు పెంచడానికి కారణం ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం కారణంగా ఈ పరిస్థితి వచ్చినదని మోడీ గారు చెప్పటం చాలా సిగ్గుచేటని విమర్శించారు. ఒకప్పుడు అలీనా దేశాల విధానం కలిగిన భారతదేశం ఇప్పుడు ఇరాన్ పై అక్రమంగా యుద్ధం చేస్తున్న అమెరికా ,ఇజ్రాయిల్ వైఖరిని మోడీ ఎందుకు ఖండించడం



లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఒకవైపు సామాన్యులు రోడ్డు పక్కన చిన్న చిన్న హోటల్స్ పెట్టుకొని పానీ పూరి బండి అమ్ముకుంటూ జీవిస్తున్న అనేక మందిపై ఈ కమర్షియల్ గ్యాస్ రేట్లు పెరగడం వల్ల నిరుద్యోగులుగా మారుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంత రేటు పెట్టిన ఆ గ్యాస్.కూడాసక్రమంగాఅందకపోవటం వలన బ్లాక్లో కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని దీనికి కారణం మోదీ ప్రభుత్వ విధానాలు కాదా అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆయిల్ రేట్లు గ్యాస్ రేట్లు కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండేవని నేడు వాటిని ప్రైవేటీకరించటం వలన ఆదాని, అంబానీల,చేతికి రేట్లు పెంచుకునే అధికారం పోయినదని దీనివలన కేంద్ర ప్రభుత్వం ధరలను అదుపు చేసే అధికారం కోల్పోయిందని అన్నారు. వారి మిత్రులైన అంబానీ అధానీ కి అధిక లాభాలు రావడం కోసం చాలా తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇంత యుద్ధం జరుగుతూ దేశం తీవ్రంగా ఇబ్బందుల్లో ఉన్న ఈ పరిస్థితుల్లో కూడా ప్రధాని అంబానీ ఆదాని లాంటి పెట్టుబడిదారులకు నాలుగు వందల శాతం లాభాలు వచ్చినాయి అని ద్రవయోల్బణం లెక్కలు చూపిస్తున్నాయి నర్సారెడ్డి ఆరోపించారు.ఈ లెక్కన సామాన్యుల మీద నిత్యవసర వస్తువులు రేట్లు మొత్తం పెరిగి ఇబ్బందులు పడుతున్న క్రమంలో అంబానీ అమెరికాలో లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతూ అది కూడా ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నారంటే బిజెపి విధానం స్వదేశీ అని రోజు డబ్బాలు కొట్టుకునే మోడీ మరి అంబానీ ఈ దేశంలో సంపాదించిన సంపదను అమెరికాలో పెట్టుబడిగా పెడుతుంటే స్వదేశీ విధానం ఏమైన దని ప్రశ్నించారు.నూనె ప్యాకెట్ పై ఒక లీటరుపై నలభై నుంచి యాభై రూపాయలు రేట్లు పెంచుతూ అలా నిర్ణయం తీసుకుంటే చూస్తూ ఉండిపోయిన మోడీ ప్రభుత్వం ప్రజలపై మోపే భారాలు పట్ల మోడీ కి ఏమి పట్టదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి తన తెలంగాణని సక్రమంగా చూసుకోలేరు కానీ కేరళ పోయి విజయన్ కి మోడీని అంటగడుతూ ఉన్నారని,తెలంగాణ సంపద మొత్తాన్ని ఇక్కడ చేసిన అప్పులను కేరళ తీసుకెళ్లి అక్కడ యాడ్స్ రూపంలో లేదా ఇతర రూపాలలో వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని నర్సారెడ్డి తీవ్రంగా ఆరోపించారు.ఈ అధికారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరు ఇచ్చారని ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఇప్పటికే మూడున్నర లక్షల కోట్ల అప్పు చేసి ఆ సంపద మొత్తాన్ని రాహుల్ గాంధీ కి మూటల రూపంలో మోయటం సరి సరికాదని ఇప్పటికైనా తెలంగాణలో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేసే కృషి చేయాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ రేట్లను తగ్గించే దానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వేలుపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృత పరుస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు, ఎన్.నాగరాజు,కుంజ.శ్రీను అజయ్ కుమార్,సీనియర్ నాయకులు బీబీజీ తిలక్,ఎంవీఎస్ నారాయణ, మరియు దేగల.మాధవరావు, మురళీకృష్ణ ,భీమేశ్వరరావు,ముత్తయ్య,రవీందర్,అబ్దుల్ సత్తార్,కో ర్సా. రవి,సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## అన్ని గ్రామాలలో మౌలికవసతులను కల్పించడానికి కృషి చేస్తున్నాము.

అక్షర కలం / భద్రాచలం

శనివారం నాడు సాయంత్రం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో గ్రూప్ వన్ ప్రొఫెషనరీ డిప్యూటీ కలెక్టర్ ల రెండు




రోజుల శిక్షణలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్య చాలావరకు పరిష్కరించామని మరియు గిరిజన రైతులకు ఇందిరా సౌర జల విద్యుత్ పథకము ద్వారా సోలార్ విద్యుత్ అందించడానికి ప్రతిపాదనలుపంపించడంజరిగిందని,సోప్ యూనిట్,మిల్లెట్ బిస్కెట్ల యూనిట్,ఇప్ప పువ్వు లడ్లకు సంబంధించిన మహిళలకు ఐటిసి వారి సహకారంతో బ్రాండింగ్ ప్యాకింగ్ డిజైనింగ్ఏర్పాటుచేశామని,గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన మెనూతోపాటు వారికి అన్నిరకాలసౌకర్యాలుకల్పించామని, ఎస్ సి హెచ్ జి,గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేశామని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకుసాధ్యమైనంత మంలో మంచినీటి సమస్య,వ ౹రియుకొన్నిపాఠశాలలకు పహరి గోడ లేదని,వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు పొలాలకు నీటి సమస్య ఉందని తెలియజేశారని అలాగే పిసా యాక్ట్ ప్రకారము గిరిజనులకే ప్రతిపథకాలు అందడం లేదని తెలియజేశారని అన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికకు పటిష్ఠ బందోబస్తు

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ పర్సన్ ల ఎన్నిక సందర్భంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కార్యాలయ పరిసరాల్లో అలాగే బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఈ ఎన్నిక ప్రక్రియకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, మున్సిపల్ కార్యాలయ ఆవరణలోకి కేవలం కొత్తగా ఎన్నికైన అభ్యర్థులు, అధికారులను మాత్రమే అనుమతించామన్నారు. పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) కె శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేందర్ గౌడ్, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, పోలీస్ అధికారుల పాల్గొన్నారు.

## కార్మికులను రోడ్డు పాలు చేస్తే సహించేది లేదు

### కొత్త టెండర్ పిలిచి కార్మికులకు విధులు కల్పించాలి

### ఎస్సీకేఎస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



**మందమర్రి, ఏప్రిల్ 04 అక్షర కలం ప్రతినిధి:**

టెండర్ పేరుతో కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తే సహించేది లేదని, వెంటనే కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు విధులు కల్పించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏరియాలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న నేటికి కొత్త టెండర్ పిలవకపోవడంతో దానిపైన ఆధారపడిన దాదాపు 220 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సింగరేణి అధికారులను పలుమార్లు కలిసిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ, కార్మికులను ఆశ పెట్టడమే తప్ప న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా, లేకుంటే వారిని తొలగించేందుకు జాప్యం చేస్తున్నారా అని కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని వెంటనే విధులకు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఏప్రిల్ 6 నుండి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04:**

మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, మున్సిపల్ పాలకవర్గం పరీక్ష ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ గా మిట్టపెల్లి సరిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పసి ప్రాణాన్ని చిది మేసిన హంతకులకు కఠినమైన శిక్ష విధించాలి.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,04)**



నారాయణపేట జిల్లాలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బసిరెడ్డిపల్లి లో నాలుగ సంవత్సరాల తేజశ్రీ అనే చిన్నారిపై కర్కశంగా క్రూరంగా ప్రవర్తించి ఆ పసిపాప ప్రాణాన్ని బలిగొన్న హంతకులను పట్టుబట్టి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈ జిల్లాలోని అనేక సంఘటనలు చవి చూడక తప్పలేదు. జిల్లా పరిపాలన యంత్రాంగం మెజిస్ట్రేట్ కలెక్టర్ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా భద్రత రక్షణ కల్పించాలి.వలసలు కరువు కాటకాలతో పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు పయనిస్తున్న తరుణంలో తమ గ్రామాల్లోని పసి పిల్లలను వదిలేసి పనికి బయలు ఎల్లిన తల్లిదండ్రుల కడుపు గోస యావత్ ప్రజానీకానందరిని కుదిపేసింది. పిల్లల భవిష్యత్తుకై తల్లిదండ్రుల తపన ఏటిలో గుగ్గిపాలుగా ఆవేదనను మిగిలించింది.ప్రభుత్వం ఈ సంఘటన పట్ల నిర్లక్ష్యాన్ని వీడి బాధిత కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ భవిష్యత్తులో ఇలాంటి ఊహకందని సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పేసి నారాయణపేట జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి మల్లేష్ కోరడం జరిగింది.

# గండీడ్‌లో బీజేపీ శిక్షణ మహాభియాన్ ముగింపు

### సిద్ధాంతం--కార్యపద్ధతులపై కార్యకర్తలకు దిశానిర్దేశం

**గండీడ్, ఏప్రిల్ 04 (అక్షర కలం):**



పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్‌లో భాగంగా గండీడ్ మండల కేంద్రంలోని విశ్వభారతి కళాశాలలో నిర్వహించిన బీజేపీ మండల స్థాయి శిక్షణ తరగతులు శనివారంతో ఘనంగా ముగిశాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరంలో కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. మండలాధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ కీలకమని, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రెండో రోజు నిర్వహించిన శిక్షణలో ఐదు ప్రధాన సెషన్లు నిర్వహించారు. 'సైద్ధాంతిక భూమిక'పై గిరిమోని శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతాలను వివరించగా, 'కార్య పద్ధతి'పై సదానంద రెడ్డి పార్టీ నిర్మాణం, కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు. 'కేంద్ర ప్రభుత్వ పథకాలు--బూత్ నిర్వహణ' అంశాలపై ఏవీ రాములు వివరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్రను వివరించారు. 'సోషల్ మీడియా, ఎ× మెటా యాప్ వినియోగం'పై డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఆధునిక సాంకేతికత వినియోగంపై సూచనలు చేశారు. చివరి సెషన్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కరణం ప్రహ్లాద రావు సమగ్రంగా వివరిస్తూ, పార్టీ లక్ష్యాల సాధనలో క్రమశిక్షణ, సమన్వయం అవసరమని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి, రాష్ట్ర నాయకులు గిరిమోని శ్రీనివాస్, ఏవీ రాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ కొమిరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శులు రాజు, మల్కయ్య, సల్కర్‌పేట్ సర్పంచ్ హేమలత పవన్ కుమార్, ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, సంటెం వెంకటేష్, కోశాధికారి శ్రీనివాసులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి, బీజేవైఎం అధ్యక్షుడు యాదగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రఘు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టారెడ్డి, కార్యదర్శి నరేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వనపల్లి నవీన్, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**అక్షర కలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04:**

గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూరు పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చెన్నూరు గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు పట్టణంలో ఆర్టీసి బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ



కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 63 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారీగా కనీసమం 50 శాతం మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులను తొలగించడం జరిగిందని, వారి స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ కలెక్టర్ కు ఘన సత్కారం

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,04)**

నారాయణపేట జిల్లా కు శిక్షణ కోసం వచ్చి తిరిగి వెళ్తున్న ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ కు శనివారం సాయశ్రీత్రం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికి పూల మాల, పుష్ప గుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... శిక్షణాకాలంలో ప్రణయ్ కుమార్ చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని కలెక్టర్ కొనియాడారు. ముఖ్యంగా నర్వ యాస్పిరేషన్ బ్లాక్ లో ప్రణయ్ కుమార్ చేపట్టిన కార్యక్రమాలు, కొత్త కొత్త ఆలోచనలతో అధికారులకు చేసిన దిశా నిర్దేశాలు అభినందనీయం అన్నారు. విభిన్న సంసృతి సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లానే కాకుండా సీఎం జిల్లాలో పని చేయడం ప్రణయ్ కు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రణయ్ ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా... నారాయణ పేటను మరవద్దని కలెక్టర్ తెలిపారు. చివరగా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల మాట్లాడుతూ... నారాయణ పేట జిల్లాలో శిక్షణ పొందటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బదిలీపై వెళ్ళిన కలెక్టర్ సిక్తా పట్నాయక్, ప్రస్తుత కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ, ఇతర అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్, పేషి స్టాఫ్ అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీధర్, సూపరింటెండెంట్ జయసుధ, డీపీ అర్ వో రషీద్, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,డిటీ అఖిల ప్రసన్న, నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు

## విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు పద్మ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి

గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమ్మడి పూడి పద్మ మాట్లాడుతూ... తన తండ్రి అమ్మడి పూడి సత్యం కు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని , రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రి తో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని, జిల్లాలో బహుశా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఇటువంటి వింత ప్రవర్తన కలిగి ఉండటం విచారకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు

రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా

సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలి

వాగు అవుతలి గ్రామాల కు వైద్య సేవల కోసమే ఆరోగ్య సేవలు

పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దు

అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలి

బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు



టి దయాగ్నోస్టిక్ కి పంపాలి

ఆసుపత్రి నిర్వహణ బాగుండాలి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04:

రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా. అంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు. సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో వాగు అవుతలి గ్రామాల ప్రజలకి వైద్య సేవల కోసమే ఏర్పాటు చేశామని చెప్పారు. పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దని సూచించారు. రోజు వారి పేషంట్స్ వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి దయాగ్నోస్టిక్ కి పంపాలని ఒక్క రోజుల్లోనే రిపోర్ట్ వారికి అందించాలని చెప్పారు... ఆసుపత్రి నిర్వహణ బాగుండాలని పలు సమస్య ల పై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం సాధించారని ప్రజా పాలన గ్రామసభలు...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అరకొర పనులే తప్ప, ప్రజలకు ఉపయోగకరమైనవి శూన్యం.

## కుర్రి నాగేశ్వరరావు. బీఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు.

అక్షర కలం/ పినపాక.



ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల పథకాలు మరియు 420 హామీలు ఏ మాత్రం నెరవేర్చకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనలకే పరిమితమై ప్రజలనెబ ఇచ్చిన హామీలను పూర్తి చేయకుండా మోసం చేస్తున్నారని మణుగూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరావు శనివారం ఒక ప్రకటనలు తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగులు, రైతులు, వృద్ధులకు గృహిణులకు ఇచ్చిన ఏ ఒక్క హామీను నెరవేర్చలేదని అన్నారు. కమిటీల పేరుతో నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలను స్టేజీపై కూర్చోబెట్టి ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, వార్డుల సమావేశాలలో ప్రజలకు ప్రజా పాలన గ్రామసభలు పేరుతో మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణుగూరు మండలంలో ఏ ఒక్క గ్రామ సభలో కూడా ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన పాపాన పోలేదని అన్నారు. ఇకనైనా ఇలాంటి ఆడంబరాలు పక్కన పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీల వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. లేదంటే రానున్న రోజులలో ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇందరమ్మ ఇండ్ల బిల్లుల విషయంలో పూటకో మాట చెబుతు న్నారని అన్నారు. పాపం అమాయకులైనటువంటి పేదవారిని ఇల్లు ఇచ్చి రోడ్డున పడేయ కుండా సకాలంలో బిల్లులు చెల్లించాలని ఈ సందర్భంగా కురి నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి

## - వైరా సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం..

అక్షర కలం/ కారేపల్లి:



స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్న ఏజెన్సీ మండలమైన సింగరేణి మండలానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందలేదని వర్షం బోర్ల ఆధారంతోని గిరిజన, గిరిజనేత రైతులు పంటలు పండిస్తున్నారు ఈ కారణంగా పంట పెట్టుబడి పెరిగి, సకాలంలో వర్షాలు పడని కారణంగా సాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని సీతారామ ప్రాజెక్టు నీళ్లను సింగరేణి కామేపల్లి మండలాలకు అందించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం పార్టీ చీమలపాడు ప్రాంత ఉద్యమ కీలక నేత, సిపిఎం సీనియర్ నాయకులు రాచర్ల జయరామయ్య 30వ వర్ధంతి సభ పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర్ శోభన్ బాబు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులోనూ ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ,రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులుగా కీలకమైన పదవులు అనుభవిస్తూ ఏజెన్సీ మండలాలకు నీరు అందించడంలో విఫలమయ్యారని తమ సొంత నియోజకవర్గాలకు నిధులు కేటాయించడం మరియు నీళ్లు తీసుకెళ్లడం వంటి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శించారు. గిరిజన మండలాలు అందునా పేదరికం తో విలవిలాడుతూ అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న ప్రజానీకానికి అభివృద్ధి చేయకపోవడం రాజ్యాంగ విద్య అని రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు వెలగబెడితే ఏమి లాభం లేదని పేర్కొన్నారు. ఈ మండలాలకు గిరిజన శాసనసభ్యులు ఉండి సాగునీరు అందించకపోవడం లొంగుబాటుకు, స్వార్థ ప్రయోజనాలకు తార్కానమని తెలిపారు. చీమలపాడు ప్రాంతంలో కాలువల నిర్మాణానికి భూములు తీసుకుంటూ 2013 నిర్వాసితుల చట్టాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయడం లేదని ఇది గిరిజనులకు అన్యాయమేనని ఆయన తెలిపారు. పత్తి మిర్చి పంటలు దెబ్బతిని ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న పంట వేశారని పంట కొనుగోలుకు ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మలు ఇవ్వాలని లేని ఎడల ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని బుక్క వీరభద్రం హెచ్చరించారు. స్తూపం వద్ద జెండాను భూక్య వీరభద్రం ఎగురు వేశారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, వల్లబోయిన కొండలరావు, సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య,మన్నెం బ్రహ్మయ్య, రాచబంటి పుల్లయ్య, పోతురాజు చందర్రావు,శాఖ కార్యదర్శిలు సురభాక సర్వయ్య, బానోత్ కిషన్, భానోత్ మంగీలాల్, రాచర్ల రణధీర్, షేరు వెంకటేశ్వర్లు, లలితమ్మ, మచ్చర్ల రమేష్, గోకినపల్లి భారత లక్ష్మీ, రాచర్ల నాగమణి, రాచర్ల జాలమ్మ, రాచర్ల రాంబాబు, సురభి ఉపేందర్, మాలోత్ హనుమ, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని "రౌడీల రాజ్యాం" లా మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.

అక్షర కలం / ఇల్లందు.

ఇందిరమ్మ రాజ్యం అనుకుంటూనే రాష్ట్రాన్ని రౌడీల రాజ్యాంగ కాంగ్రెస్ ప్రభుత్వం మార్చేసిందని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జి భానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. శనివారం ఇల్లందు బిఆర్ఎస్ కార్యాలయంలో భానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గజ్వేల్ లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి ఆఫీసు మీద దాడి చేసి ఫర్నిచర్ ని ధ్వంసం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గాంధీ వాదం అని చెప్పుకుంటూ నే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని ప్రసంగాలలో సమావేశాలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రేవంత్ రెడ్డి మాటలు విని కాంగ్రెస్ కార్యకర్తలు రౌడీలుగా రెచ్చిపోతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మీ ఇందిరమ్మ పాలన? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వినాశనం విధ్వంసం, దాడులు, కొట్లాటలు, లాక్కోవడాలు ఇల్లు కూలగొట్టడాలు ఇటువంటి అరాచకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది తప్ప ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ప్రభుత్వాన్ని నడపడం లేదు అని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునకానందాన్ని పొందుతున్నారని హరిప్రియ నాయక్ దుయ్యబట్టారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రానికి 10 సంవత్సరాల పరిపాలన అందించిన తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కార్యాలయానికి రక్షణ అందించే స్థితిలో తెలంగాణ పోలీసులు లేరా అని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో చేరిన బాలాజీ జిపి బిఆర్ఎస్ వార్డు మెంబర్లు, కార్యకర్తలు.

అక్షర కలం/ ఇల్లందు:



ఇల్లందు పట్టణంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కి చెందిన బిఆర్ఎస్ వార్డు మెంబర్లు గుగులోత్ కవిత, తాటి శైలజ, తో పాటు ఒక ఇండిపెండెంట్ వార్డు మెంబర్ వేముల వెంకట్ లు వారితో పాటు మరో 15 మంది కార్యకర్తలు బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ప్రతి మండలం పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికే కాకుండా సంక్షేమ హాస్టల్లో ఉండే పేద విద్యార్థులందరికీ సన్న బియ్యం తినే అవకాశాన్ని దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన నిరుపేద మధ్యతరగతి ప్రజలందరికీ పంపిణీ చేసే భాగ్యం కాంగ్రెస్ పార్టీకె దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ప్రభుత్వమని మహిళలందరి సంక్షేమాన్ని చూసే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం మొత్తం ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేసిందని అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు నివసించే ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందజేస్తుందన్నారు. 10 ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హుల అందరికీ డబల్ బెడ్ రూమ్ అందించలేకపోయిందని, పట్టణ పేద ప్రజలకు సొంతింటి కల ఎండమావి గానే మారిందని, 10 ఏండ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలన కాలంలో ఒక్క రేషన్ కార్డును అర్హులైన ప్రజల కు ఒక్కరి కూడా మంజూరు చేయలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకుల మాటలు నమ్మవద్దని ఆయన తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం, ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలైన విలువైన వైద్యాన్ని అందించడానికి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను అనేక ప్రాంతాల అభివృద్ధిని చేసేందుకు చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండదండలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ ఉపసర్పంచ్ కట్టోజు ఈశ్వరమ్మ, బాలాజీ నగర్ వార్డు మెంబర్లు వల్లాల రంజిత్ కుమార్, భూక్య కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషం

- ఇది ఇందిరమ్మ రాజ్యమా.... రేవంత్ రెడ్డి గూండా రాజ్యమా అర్థం కాని పరిస్థితి నెలకొంది
- దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4; సిద్దిపేట జిల్లా గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ల ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్ష రెడ్డికి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు సరైన ధరలు, సకాలంలో కొనుగోలు, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రైతు బతుకుదెరువు మాత్రమే కాదు, అతని ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. పంటల కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు.రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు గోదాములు, తూకం యంత్రాలు,రవాణా సౌకర్యాలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయడం,మద్దతు ధరలు రైతులకు లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.రైతు ఉత్పత్తికి సరైన విలువ దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని అన్నారు.రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.రైతు కష్టాలను దగ్గరుండా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్‌రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, ఉత్సాహవంతులైన యువతను ప్రోత్సహించడం, వారికి నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలలో సముచిత ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన విధానమనీ, ఈ మార్పుల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధికీ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుంది

## అల్లీపూర్ లో కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ల ప్రారంభం

## ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04:**

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోనే గ్రామల అభివృద్ధి సాధ్యంఐతుందని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సహకారంతో అల్లీపూర్ గ్రామానికి 10 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు గ్రామస్థులు వారికీ కృతజ్ఞతలు తెలియజేసారన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంబాల మనేమ్మ, ఉప సర్పంచ్ కొలన్ పాక శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించరన్నారు. అంతేకాకుండా గత 6 నెలల ముందు కూడా ఇంచార్జ్ మంత్రి సహకారం తో ఐకేపీ సెంటర్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి అయినా విషయన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ నముండ్ల వినోద్, మండల కాంగ్రెస్ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,6వ వార్డ్ మెంబెర్ సునీల్ గ్రామస్తులు చెలిమల రాజిరెడ్డి, వానాకర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దృగల భూమయ్య, ఇర్మల్ల ముత్యం, కోడెల నాగరాజు,కోర్రి శంకర్,ఎర్ర బాలయ్య,కప్పేరా శేఖర్, దుర్గారెడ్డి, మల్లయ్య,దేవయ్య, సురేష్, మల్లయ్య, పర్శరాములు,యాదగిరి పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కొత్తగూడెంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాలుకు రూ.20 లక్షలు హామీ

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 20 లక్షల రూపాయలు ప్రకటించారు.తెలంగాణ ఉద్యమకారుడు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నవతన్ విజ్ఞప్తి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఆయన కుమారుడు రాఘవ సిఫార్సు మేరకు రవిచంద్ర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు ఇస్తానని ప్రకటించారు.కొత్తగూడెంలో పర్యటిస్తున్న ఎంపీ రవిచంద్రను నవతన్ కలిసి హాల్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదన వివరాలను అందజేశారు.తన విజ్ఞప్తి పట్ల వెంటనే సానుకూలంగా స్పందించడంతో నవతన్ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వెంకటేశ్వరరావు,ఆయన కుమారుడు రాఘవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# మంచు కొండల్లో మీసేవ అమోఘం

## కేదారేశ్వరుని సన్నిధిలో ఆరో సారి సిద్దిపేట అన్నప్రసాదం

## ఈ నెల 22 కేదార్ నాథ్ యాత్ర ప్రారంభం.14 కేదార్ నాథ్ లో అన్నదానం నిర్వహించెందుకు వెళ్లే ఆహార పదార్థాల వాహనం ప్రారంభం

## కేదార్ నాథ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04:**

సిద్దిపేట అన్నదాన కార్యక్రమం గొప్పతనం ఎల్లలు దాటేలా చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం రోజున సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కేదార్ నాథ్ లో అన్నదానం కార్యక్రమం చెపట్టే యాత్ర, అక్కడి కి పంపే ఆహార పదార్థాల వాహన ప్రారంభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ కేదార్ నాథ్ కు వచ్చే భక్తులకు మీరు చేసే అన్న దానం గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా మంచు కొండల్లో మీరు చేస్తున్న సేవ ప్రశంసనీయమ న్నారు. ఇది ఎప్పుడు కొనసాగాలని ఆకాంక్షించారు. యాత్రికులకు అన్నదాన సేవలు అందించడానికి ఈ సంవత్సరం ఏప్రిల్ 22 నుండి ప్రారంభమయ్యే కేదార్నాథ్ యాత్ర యాత్రికులకు అన్నప్రసాదం అందించడానికి ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు స్థానిక శ్రీ శరబేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణములో ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంబిస్తామని చెప్పారు. కేదార్నాథ్ సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04:**



సిద్దిపేట నియోజకవర్గం లో ని నంగునూరు మండల పరిధిలోని గట్ల మల్యాల గ్రామంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ గట్లమల్యాల అభివృద్ధికి నా వంతు కృషి చేశా అమ్మవారి దయతో మళ్లీ మంచి రోజులొస్తాయి గట్లమల్యాలతో పాటు వాగు అవతల గ్రామాలకు విద్య, వైద్యం, సాగునీరు అందించాము.కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇస్తే, నేడు మూడు సీజన్లుగా రైతుబంధు రాని పరిస్థితి.గట్లమల్యాల అభివృద్ధికి ఎప్పటికీ నా వంతు సహకారం అందిస్తా గట్లమల్యాల గ్రామంలో మీ అందరితో కలిసి పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.అమ్మవారి ఆశీస్సులు, కేసీఆర్ సహకారంతో ఈ గ్రామాన్ని గతంలో దినదినాభివృద్ధి చేశాము.వాగు అవతల ఉన్న ఈ గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయని, వాటిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఎవరూ అడగకముందే ఇక్కడ కోటి 60 లక్షల రూపాయలతో పీహెచ్‌సీ భవనాన్ని మంజూరు చేయించాను. ముగ్గురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులను నియమించి రాత్రింబవళ్లు గట్లమల్యాల ప్రజలకు వైద్యం అందేలా చేశాము.నేను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతుల కోసం ప్రత్యేకంగా సబ్ మార్కెట్ యార్డ్ తీసుకువచ్చాను. ఇక్కడే షెడ్లు నిర్మించి, వడ్లు, మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల కష్టాలు తీర్చాం. వాగు అవతల గ్రామాలకు సాగునీరు రావాలని ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా మంజూరు చేశాము.ఆ లిఫ్ట్ పనులు పూర్తయి ట్రయల్ రన్ కూడా సక్సెస్ ఫుల్ గా జరిగింది. ఈ ప్రాంత విద్యార్థుల కోసం అక్కన్నపల్లి లో మోడల్ స్కూల్ తెచ్చుకున్నాము. ప్రత్యేకంగా గట్లమల్యాల గ్రామంలో ఎస్సీ బాలికల హాస్టల్ ను మంజూరు చేశాం. డబుల్ రోడ్లు వేయించడంతో పాటు, గ్రామంలోని అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం తరపున మరియు నా వ్యక్తిగత హోదాలోనూ పూర్తి సహకారం అందించాను.గట్లమల్యాల ప్రజలు నాపై ఎంతో ప్రేమ, అభిమానం చూపిస్తున్నారు.భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు ఎంత మంచిగా పడిందో మీకు తెలుసు. కానీ నేడు ఒక పంటకు ఇస్తే, మూడు పంటలకు ఎగ్గొట్టే పరిస్థితి వచ్చింది. రైతుబంధు సరిగ్గా రావడం లేదు. గతంలో లాగా 24 గంటల కరెంట్ రావడం లేదు. సాయంత్రం కరెంట్ పోతే మళ్లీ ఉదయం 4 గంటలకు వస్తున్న పరిస్థితిని రైతులు చూస్తున్నారు.ఏది ఏమైనా ఆ పెద్దమ్మ తల్లి దయ, ఆశీర్వాదం మనందరి పైన ఉంటుంది. అమ్మవారి దయతో మళ్లీ మంచి రోజులు వస్తాయి.గట్లమల్యాల గ్రామానికి, సిద్దిపేటకు, మన తెలంగాణ రాష్ట్రానికి అంతా మంచే జరగాలని మనసారా ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

## ప్రజల ఆరోగ్యం -- ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం పూజల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 04:**

ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన ప్రజా హిత పాలనను చాటుకుంది. ఈ రోజు శనివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన మొత్తం 120 మంది లబ్ధిదారులకు రూ.45,25,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఇంచార్జ్ పూజల హరికృష్ణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప ఆధారంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలు అనారోగ్య సమస్యలతో లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా అండగా నిలుస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పేదల ఆరోగ్యం, విద్య, జీవనోపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే రాష్ట్ర ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట్ స్వామి మార్గదర్శకత్వంలో సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందిన సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామికి,ఇంచార్జ్ పూజల హరికృష్ణకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దిన్ అహ్మద్, డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, దాస అంజన్న, అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి,గుర్రం అంజిరెడ్డి,మార్క పద్మ, టీఎంపీస్ అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,అర్షద్,మున్నా,కేమ్మసారం రాజేష్ ఖన్నా,వాహబ్, గాయశుద్దీన్, రషద్,మేరుగు రాజు,శ్రీనివాస్ రెడ్డి,సలీం,అక్బర్,ఏరబోలు రాజిరెడ్డి,దేశెట్టి నరేష్, అజమాత్, చోట అజమాత్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955